జాతీయ దిన పత్రిక
# తొలివెలుగు
మన భాష.. మన పత్రిక..
https://tholivelugu.com/
హైదరాబాద్ సంపుటి:01 సంచిక: 40 18-2-2026 వెల: రూ.2/- పేజీలు: 06

విలేకరులు కావలెను
తొలివెలుగు జాతీయ దిన పత్రిక మన భాష.. మన పత్రిక..
www.epaper.tholivelugu.com
Contacts
తెలంగాణ
94911 34365
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో
తొలివెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు.

# ఈ నెల 23న కేబినెట్ భేటీ..



- నెల 23న మధ్యాహ్నం 3 గంటలకు తెలంగాణ కేబినెట్ సమావేశం
- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై చర్చించనున్న కేబినెట్
- శాఖలవారీగా బడ్జెట్ కేటాయింపులు
- కొత్త పథకాల అమలుపై నిర్ణయం తీసుకునే ఛాన్స్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 2026-27 వార్షిక బడ్జెట్ రూపకల్పన ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 23న మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణ, నిధుల కేటాయింపులు, కొత్త పథకాల అమలుపై ఈ భేటీలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఈ కేబినెట్ సమావేశంలో ప్రధానంగా ఫిబ్రవరి 26 నుండి ప్రారంభం కానున్నట్లు సమాచారం ఉన్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల షెడ్యూల్‌ను ఖరారు చేయనున్నారు. సుమారు 10 నుండి 15 రోజుల పాటు ఈ సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా.. వివిధ ప్రభుత్వ శాఖల వారీగా నిధుల కేటాయింపులు, ముఖ్యంగా సాగునీటి

- మిగతా 2వ పేజీలో




## బడులకు 5 స్టార్ రేటింగ్: లోకేశ్

- వెయ్యి కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
- వైసీపీ తెచ్చిన జీవో 117తో పిల్లలు బడికి దూరం
- కూటమి ప్రభుత్వం వచ్చాక రద్దు చేశాం
- 'వన్ క్లాస్-వన్ టీచర్' విధానం 33 శాతానికి పెంచాం: మంత్రి లోకేశ్
- 'నాడు-నేడు'లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి: గౌతు శిరీష

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ 5స్టార్ రేటింగ్‌లోకి తెస్తామని, రూ.వెయ్యి కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మంగళవారం 'నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలల ఆధునీకరణలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని, ఆ పనులకు సకాలంలో బిల్లులు చెల్లించిన విషయం వాస్తవమేనా?' అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు. గత ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం చేపట్టిన తర్వాత కూడా 233 పాఠశాలల్ని మూసివేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన జీవో 117 వల్ల పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ జీవో రద్దు చేశామని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎస్ఎంసీ అకౌంట్‌లో రూ.200 కోట్లు ఉన్నాయని, ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.800 కోట్లు అదనంగా కేటాయించామన్నారు. ఈ రెండూ కలిపి వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.1000 కోట్లు ఖర్చు చేసే అవకాశం వచ్చిందన్నారు. మరోవైపు పాఠశాలల విద్యాభివృద్ధిలో 'వన్ క్లాస్- వన్ టీచర్' విధానం చాలా కీలకమైందన్నారు. గతంలో 3 శాతం పాఠశాలల్లోనే ఈ విధానం ఉంటే.. ఇప్పుడు 33 శాతానికి పెంచామన్నారు. దీనిద్వారా

- మిగతా 2వ పేజీలో



## 3 గంటల్లో ముగిసిన ఇరాన్, అమెరికా చర్చలు

- జెనీవాలోని ఒమన్ రాయబారి ఇంట్లో పరోక్ష అణు చర్చలు
- చర్చల వేళ హార్ముజ్ జలసంధిని మూసేసిన ఇరాన్

2లో



## మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురు

- కిడ్నాప్ కేసులో అరెస్ట్ నుంచి రక్షణకు నిరాకరణ
- క్వాష్ పిటిషన్ పై విచారణ మార్చి 3కు వాయిదా



## ద్వైపాక్షిక బంధం... గ్లోబల్ స్థాయికి!

- భారత్, ఫ్రాన్స్ నిర్ణయం
- మాక్రాన్‌మోదీ కీలక చర్చలు
- 21 ఒప్పందాలపై సంతకాలు

ముంబై: భారత్, ఫ్రాన్స్ సంబంధాల్లో నూతన శకానికి తెర లేచింది. అంతర్జాతీయంగా తీవ్ర అస్థిర పరిస్థితుల నేపథ్యంలో ద్వైపాక్షిక బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. వాటిని 'ప్రత్యేక ప్రపంచ స్థాయి వ్యూహాత్మక భాగస్వామ్యం'గా తీర్చిదిద్దుకోవాలని నిశ్చయించాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్, ప్రధాని నరేంద్ర మోదీ నడుమ జరిగిన చర్చల్లో ఈ మేరకు కీలక ఒప్పందం కుదిరింది. రక్షణ, వర్తకం మొదలుకుని అరుదైన ఖనిజాల దాకా అన్ని రంగాల్లోనూ పరస్పర సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవాలని నేతలు నిర్ణయించారు. ఈ దిశగా రక్షణ, అత్యంత అధునాతన టెక్నాలజీ, సంప్రదాయేతర ఇంధన వనరులు, ఆరోగ్యం తదితరాలకు సంబంధించి ఇరు దేశాల నడుమ 21 కీలక ఒప్పందాలు కుదిరాయి. భారత్ ఎలక్ట్రానిక్స్

2లో

## ఎయిర్‌లైన్స్ దోపిడీపై రాఘవ్ చద్దా ఫైర్..



- పార్లమెంటులో ఎయిర్‌లైన్స్ విధానాలపై రాఘవ్ చద్దా ప్రశ్న
- అదనపు లగేజ్ ఫీజులపై ద్వంద్వ వైఖరి ఆరోపణ
- విమానాల ఆలస్యంపై ప్రయాణీకులకు న్యాయం ఎక్కడ?
- కఠిన నిబంధనల కోసం ఎంపీ డిమాండ్

2ల

## శ్రీవారి సొమ్ము దోపిడీకి ఇందాపూర్ ముసుగు



- మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపాటు
- ఆ డెయిరీ పేరుతో హెరిటేజ్‌కు దోచి పెట్టేందుకు కుట్ర
- టీటీడీ నెయ్యి కాంట్రాక్ట్ దక్కించుకునే కుతంత్రం



## నివసిస్తున్న చోటే ఇళ్లు

- నిరుపేదల కోసం ఇందిరమ్మ పథకం కింద భారీ భవన సముదాయాలు
- ఉపాధి పొందుతున్న ప్రాంతంలోనే నిర్మించి ఇవ్వాలని సర్కారు నిర్ణయం
- బస్తీ ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లక పోవడమే కారణం
- 'క్యూర్'ప్రాంతంపై మంత్రుల సమీక్ష

హైదరాబాద్: బస్తీలు, మురికివాడల్లో ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్న నిరుపేదలకు అదే ప్రాంతంలో భారీ భవన సముదాయాలు నిర్మించి ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందిరమ్మ పథకం కిందనే ఆ ఇళ్లను నిర్మిస్తారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇదే తరహాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం కింద భారీ ఎత్తున నగరంలో గృహ సముదాయాలు

## 4 వారాల్లో లొంగిపోవాల్సిందే.. సిద్దార్థ్ రెడ్డి అప్పీల్ కొట్టివేత

- నటి ప్రత్యూష మృతి కేసులో సుప్రీంకోర్టు తీర్పు
- గొంతు నులిమి చంపలేదని, అత్యాచారం జరగలేదని స్పష్టీకరణ
- కానీ.. 'మ్యూచువల్ సూసైడ్ ప్యాక్ట్'లో బతికిన వాడిదే బాధ్యతని వెల్లడి
- పోస్టుమార్టం చేసిన డా. మునిస్వామి తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం



2లో

బుధవారం
18-02-2026
Telangana
తెలంగాణ
జాతీయ దిన పత్రిక
తొలివెలుగు
మన భాష.. మన పత్రిక..


## మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురు

అమరావతి: మోహన్‌బాబు యూనివర్సిటీ చాన్స్‌లర్, సినీనటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురైంది. విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసులో అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు న్యాయస్థానం నిరాకరించింది. విద్యార్థి నాయకుల కిడ్నప్‌నకు ముందు, తరువాత కూడా కేసులో ప్రధాన నిందితుడు వర్సిటీ పీఆర్‌వో సతీష్‌తో పిటిషనర్ ఫోన్‌లో మాట్లాడారని, మెసేజ్‌లు కూడా చేసుకున్నారని పోలీసులు చెబుతున్నారని గుర్తుచేసింది. ఫోన్ కాల్స్‌తో పాటు మెసేజ్‌లను విశ్లేషించి ఫోరెన్సిక్ ల్యాబోరేటరీ నివేదిక అందజేయాల్సి ఉందని పేర్కొంది. ఈ దశలో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. అరెస్టతో పాటు ఎఫ్ఐఆర్ ఆధారంగా తదుపరి చర్యలు నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలన్న మోహన్‌బాబు అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. అనుబంధ పిటిషన్‌ను కొట్టివేసింది. వ్యాజ్యంపై లోతైన విచారణ జరుపుతామని పేర్కొంటూ క్వాష్ పిటిషన్‌పై విచారణను మార్చి 3కి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు.

## 3 గంటల్లో ముగిసిన ఇరాన్, అమెరికా చర్చలు

జెనీవా: వివాదాస్పద అణు కార్యక్రమానికి ఇరాన్ చరమగీతం పాడాలన్న ప్రధాన డిమాండ్‌తో గతంలో జరిగిన తొలి దఫా పరోక్ష అణు చర్చలకు కొనసాగింపుగా మంగళవారం జెనీవాలో ఇరాన్, అమెరికాల మధ్య మరోదఫా చర్చలు జరిగాయి. జెనీవాలోని ఒమర్ దౌత్యవేత్త అధికారిక నివాసంలో ఒమన్ మధ్యవర్తులతో వేర్వేరుగా అమెరికా, ఇరాన్ ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈసారి రెండో రౌండ్ చర్చలు కేవలం మూడు గంటల్లోనే ముగియడం గమనార్హం. చర్చల ఫలితాలను ఇంకా అధికారికంగా వెల్లడించలదు. అణుబాంబు తయారీ కోసం ప్రయత్నిస్తున్న ఇరాన్‌ను నిలువరించడంతోపాటు ఆ దేశంలో పౌర హక్కుల ఉల్లంఘనలకు స్వస్తిపలుకుతూ ప్రజారంజక పాలన అందించడం, ఖమేనీ ప్రభుత్వం గద్దె దిగడం వంటి డిమాండ్లతో అమెరికా ప్రతినిధి బృందం జనీవాకు తరలివచ్చిందని ఇప్పటికే వార్తలొచ్చాయి. రెండో రౌండ్ భేటీలో ఏఏ అంశాలు ప్రధానంగా చర్చకొచ్చాయో తెలియరాలేదు. పరోక్ష చర్చల్లో అమెరికా తరఫున అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్, పశ్చిమాసియాలో ట్రంప్ దూత స్టీవ్ విట్కాఫ్‌లు పాల్గొన్నారు. ఇరాన్ తరఫున ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ ముడి చమురు రవాణా నౌకల రాకపోకలను స్తంభింపజేస్తూ హార్ముజ్ జలసంధిని ఇరాన్ కొన్ని గంటలపాట మూసేసింది!

## ఈ నెల 23న కేబినెట్ భేటీ.


ప్రాజెక్టులు, విద్య, వైద్య రంగాలకు ఇవ్వాల్సిన ప్రాధాన్యతపై చర్చించనున్నారు. వీటితో పాటు.. ఎన్నికల హామీలైన ఆరు గ్యారంటీల అమలుకు సంబంధించి బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి పథకాలకు అవసరమైన ఆర్థిక వెసులుబాటుపై కేబినెట్ తుది నిర్ణయం తీసుకోనుంది. రాష్ట్రంలో కొత్తగా అమలు చేయాలని భావిస్తున్న కొన్ని సంక్షేమ పథకాలపై కూడా ఈ సమావేశంలో స్పష్టత వచ్చే ఛాన్స్ ఉంది. గత బడ్జెట్ కంటే ఈసారి కేటాయింపులు మరింత వాస్తవిక దృక్పథంతో, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండేలా ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది.

కేంద్రం నుండి రావాల్సిన నిధులు, రాష్ట్ర స్వంత ఆదాయ వనరులపై కూడా మంత్రులు సమీక్షించనున్నారు. ఇప్పటికే డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్ని శాఖల అధికారులతో వరుస సమావేశాలు నిర్వహించి బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధం చేశారు. కేబినెట్ ఆమోదం పొందిన తర్వాత, ఫిబ్రవరి చివరి వారంలో లేదా మార్చి మొదటి వారంలో బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

## ఎయిర్‌లైన్స్ దోపిడీపై రాఘవ్ చద్దా ఫైర్..

విమాన ప్రయాణం చేసే ప్రతి ఒక్కరికీ ఏదో ఒక సమయంలో చేదు అనుభవం ఎదురయ్యే ఉంటుంది. ముఖ్యంగా సామాను బరువు కొంచెం పెరిగినా అదనపు చార్జీలు వసూలు చేసే ఎయిర్‌లైన్స్, విమానం గంటల కొద్దీ ఆలస్యమైనప్పుడు మాత్రం ప్రయాణీకులకు ఎందుకు సమాధానం చెప్పవు? ఇదే అంశాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా పార్లమెంటు వేదికగా ప్రశ్నించారు. పార్లమెంటులో రాఘవ్ చద్దా మాట్లాడుతూ, ఎయిర్‌లైన్స్ అనుసరిస్తున్న ద్వంద్వ విధానాలను ఎండగట్టారు. "ప్రయాణీకుల బ్యాగ్ కేవలం ఒక కిలో ఎక్కువ బరువు ఉన్నా ఎయిర్‌లైన్స్ వెంటనే అదనపు డబ్బులు వసూలు చేస్తాయి. కానీ అదే విమానం 3 గంటలు ఆలస్యంగా వచ్చినప్పుడు ఎయిర్‌లైన్స్ ఎందుకు మౌనంగా ఉంటాయి? ప్రయాణీకుల సమయానికి విలువ లేదా?" అని ఆయన నిలదీశారు. ప్రయాణీకులకు కలిగే ఇబ్బందులకు ఎయిర్‌లైన్స్ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి ప్రయాణీకుడు ఆలోచించే ఈ నిజమైన ప్రశ్న పార్లమెంటులో ప్రతిధ్వనించింది. విమానయాన సంస్థలు తమ సేవల్లో లోపాలు ఉన్నప్పుడు ప్రయాణీకులకు తగిన పరిహారం లేదా ప్రత్యామ్నాయ వసతులు కల్పించేలా నిబంధనలు మరింత కఠినతరం కావాల్సిన అవసరం ఉందని ఈ చర్చ ద్వారా స్పష్టమైంది.

## బడులకు 5 స్టార్ రేటింగ్: లోకేశ్



మెరుగైన ఫలితాలు వస్తున్నాయన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రధానంగా ఐదు అంశాలను పరిగణలోకి తీసుకున్నామని తెలిపారు. లీక్ ప్రూఫ్ బిల్డింగ్స్, పెయింట్స్, బెంచీలు, టాయ్‌లెట్స్, తాగునీరు అందించాలని నిర్ణయించామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇస్తున్నామని, అన్ని పాఠశాలలను 5 స్టార్ రేటింగ్‌కు తేవాలన్నది ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఇప్పటి వరకూ ఒక్క పాఠశాల కూడా 5 స్టార్ రేటింగ్‌లో లేదన్నారు. పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత తమపై ఉందని, అవసరమైనచోట పాఠశాల భవనాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని నిర్ణయించామన్నారు. 2014-19లో చేసిన పనులకు బిల్లుల చెల్లింపునకు చర్యలు చేపడతామన్నారు. తొలుత మాట్లాడిన గౌతు శిరీష గత ప్రభుత్వం నాడు-నేడు పేరుతో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడిందని, నేటికీ అనేకచోట్ల అసంపూర్తి నిర్మాణాలు ఉన్నాయని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో 'నాడు-నేడు'లో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలను పూర్తి చేయాలని కోరారు.

# 4 వారాల్లో లొంగిపోవాల్సిందే.. సిద్ధార్థ్ రెడ్డి అప్పీల్ కొట్టివేత

న్యూఢిల్లీ: రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఏపీలో సంచలనం సృష్టించిన వర్ధమాన సినీనటి ప్రత్యూష మృతి కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. సుదీర్ఘ న్యాయ పోరాటం, దశాబ్దాల నిరీక్షణ అనంతరం సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం తుది తీర్పును వెలువరించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ప్రత్యూష ప్రియుడు సిద్ధార్థ్ రెడ్డిని దోషిగా తేలుస్తూ, అతనికి విధించిన శిక్షను అనుభవించేందుకు నాలుగు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశించింది. ఈమేరకు జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ హైకోర్టు విధించిన శిక్షను సవాల్ చేస్తూ గుడిపల్లి సిద్ధార్థ్ రెడ్డి, శిక్షను పెంచాలని కోరుతూ ప్రత్యూష తల్లి సరోజినీ దేవి దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరిపిన కోర్టు.. తుది తీర్పును వెల్లడించింది. మెరిట్స్ లేవంటూ సిద్ధార్థ్ రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసింది. గత నవంబర్‌లో వాదనలు విన్న సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

**సుప్రీంకోర్టు తీర్పు12 కీలక పాయింట్లు**

జస్టిస్ మనోజ్ మిశ్రా తీర్పును చదువుతూ 12 అంశాలను ప్రాతిపదికగా తీసుకున్నట్లు వెల్లడించారు.

హత్య అనే వాదన చెల్లదు: ప్రత్యూషను గొంతు నులిమి చంపారన్న ఆరోపణలకు సరైన ఆధారాలు లేవు. హత్య కోణాన్ని కోర్టు తోసిపుచ్చింది.

విషమే ప్రాణం తీసింది: అందుబాటులో ఉన్న మెడికల్ రిపోర్టులు, ప్రత్యక్ష సాక్ష్యాల ప్రకారం.. ఆమె మరణం కచ్చితంగా విషం తీసుకోవడం వల్లనే సంభవించినట్లు రూఢీ అయ్యింది.

అత్యాచారం జరగలేదు: సిద్ధార్థ్ రెడ్డి ప్రత్యూ షపై అత్యాచారానికి పాల్పడ్డాడన్న ఆరోపణలు రుజువు కాలేదు.

ఆలస్యపు ఆరోపణలు: కేసు విచారణ చాలా కాలం జరిగా క, ఆలస్యంగా అత్యాచారం, హత్య జరిగిందంటూ చేసిన ఆరోపణలను పరిగణనలోకి తీసుకోవడం కష్టసాధ్యం.

డాక్టర్ మునిస్వామిపై ఆగ్రహం: ఈ కేసులో అత్యంత కీలకమైన పోస్టుమార్టం నివేదికను అందించిన డాక్టర్ బి.మునిస్వామి తీరును సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఆయన సమర్పించిన నివేదిక 'అన్‌ప్రొఫెషనల్'గా ఉందని తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

ముందస్తు లీకులు: నివేదికను అధికారికంగా సమర్పించకముందే, అసంపూర్తి సమాచారాన్ని బయటపెట్టడం వల్ల కేసు దారి మళ్లిందని, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉన్నాయని కోర్టు అభిప్రాయపడింది.

సాక్షి నం. 34 కీలకం: సాక్షి నంబర్ 34 వాంగ్మూలం విశ్వసనీయంగా ఉందని, అది తీర్పులో కీలకపాత్ర పోషించిందని ధర్మాసనం తెలిపింది.

నిందితుడికి వ్యతిరేకంగా: పరిస్థితుల ప్రభావం, సాక్ష్యాలు స్పష్టంగా నిందితుడికి వ్యతిరేకంగా ఉన్నాయి.

ప్రమాదవశాత్తు కాదు: కూల్‌డ్రింక్‌లో ఏదో కలిపామని, అది ప్రమాదవశాత్తు జరిగిందన్న డిఫెన్స్ వాదనను కోర్టు నిర్ద్వంద్వంగా తిరస్కరించింది.

విషం కొన్నది అతడే: ఆత్మహత్య చేసుకోవడానికి ఉపయోగించిన 'నొవాక్రాన్'అనే పురుగుల మందును సిద్ధార్థ్ రెడ్డే కొనుగోలు చేశాడన్న విషయం రుజువైంది. ఇది ఆత్మహత్యకు ప్రేరేపించడమే.

ఆ తీర్పు వర్తించదు: వెల్లూరు కేసులో ఇచ్చిన తీర్పును ఈ కేసులో అన్వయించుకోలేమని కోర్టు స్పష్టం చేసింది.

# శ్రీవారి సొమ్ము దోపిడీకి ఇందాపూర్ ముసుగు

అమరావతి: చంద్రబాబు మరో స్కామ్ ఇందాపూర్ డెయిరీ అని, ఆ డెయిరీ పేరుతో హెరిటేజ్‌కు దోచి పెట్టేందుకు ఆయన కుట్ర చేశారని శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. హెరిటేజ్.. టీటీడీకి నెయ్యి సరఫరా చేసే కాంట్రాక్ట్ దక్కించుకునే కుతంత్రం చేసిన చంద్రబాబు, తిరుమల లడ్డూల్లో కల్తీ నెయ్యి వాడారని నిందలు వేశారని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. అయితే ఇందాపూర్ డెయిరీ వ్యవహారంతో చంద్రబాబు కుట్ర బట్టబయలు అయిందని, అందుకే సభలో తాము చర్చకు పట్టుబడితే ప్రభుత్వం పారిపోయిందన్నారు. మంగళవారం ఆయన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలతో కలిసి అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. 'ఇందాపూర్ డెయిరీ ముసుగులో భారీ ఎత్తున శ్రీవేంకటేశ్వరస్వామి సంపదను తన కుటుంబ సంస్థ హెరిటేజ్‌కు దోచి పెట్టేందుకు చంద్రబాబు పూనుకున్నాడు. ఆ దుర్బుద్ధితోనే కల్తీ నెయ్యి పేరుతో శ్రీవారి ప్రసాదంపై నిందలు మోపాడు. ఇప్పుడు చంద్రబాబు చేసిన కుట్రలు బట్టబయలయ్యాయి. అందుకే ఇందాపూర్‌హెరిటేజ్ అనుబంధం గురించి మండలిలో చర్చకు పట్టుబడితే ప్రభుత్వం భయపడిపోతోంది' అన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ఎంతో భక్తితో పూజించే కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరుడి లడ్డూ ప్రసాదం గురించి సీఎం చంద్రబాబు తప్పుడు ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూశాడు. లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు, గొడ్డు మాంసం, చేపల నూనె కలిసిందని చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ సహా కూటమి నాయకులు దుష్ప్రచారం చేశారు. జంతువుల కొవ్వు కలిసిందంటూ వారు చేసిన ప్రచారమంతా పచ్చి అబద్ధమని సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ ఏర్పాటు చేసిన సిట్ చార్జిషీట్‌తో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలోనే లడ్డూపై దుష్ప్రచారం చేయడం వెనుక ఉన్న దుర్బుద్ధి బయట పడింది. తన కుటుంబ సంస్థ హెరిటేజ్ డెయిరీకి లాభం చేకూర్చడానికి దేవుడి లడ్డూను వాడుకున్నాడు. పనిలో పనిగా వైఎస్ జగన్‌ను హిందూ వ్యతిరేకిగా చిత్రీకరించడానికి భారీ కుట్ర చేశాడు.

**నాడు నెయ్యి కాంట్రాక్టులు ఇందాపూర్ డెయిరీకే**

2014 19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ నెయ్యి సరఫరా కాంట్రాక్టులను ఇందాపూర్ డెయిరీ అనే సంస్థ ముసుగులో హెరిటేజ్ ఫుడ్స్ సంస్థకు చంద్రబాబు కట్టబెట్టారు. ఈ ఇందాపూర్ డెయిరీ అనేది హెరిటేజ్ ఫుడ్స్ అనుబంధ సంస్థే. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చైర్‌పర్సన్‌గా ఉన్న హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్‌కు దేశంలో పాలు, పాల ఉత్పత్తులు (డెయిరీ ప్రొడక్ట్స్) తయారు చేసే 22 సంస్థలు ఉన్నాయి. మహారాష్ట్రలోని 'ఇందాపూర్ డెయిరీ అండ్ మిల్క్ ప్రొడక్ట్స్ లిమిటెడ్' కూడా వాటిలో ఒకటి. ఆ ఇందాపూర్ డెయిరీకే 201419లో నాటి సీఎం చంద్రబాబు ఏకపక్షంగా టీటీడీ నెయ్యి సరఫరా కాంట్రాక్టులు కట్టబెట్టింది. ఇందాపూర్ డెయిరీ సరఫరా చేసిన నెయ్యి శాంపిల్స్ 2016లో ల్యాబ్ పరీక్షల్లో విఫలమయ్యాయి. ఆ డెయిరీపై అనర్హత వేటు వేశారు. కానీ కేవలం ఆరు నెలల్లోనే ఆ అనర్హతను తొలగించారు. ఆ తర్వాత 2019లో అధికారం నుంచి దిగిపోయే వరకు ఇందాపూర్ డెయిరీకి రూ.వందల కోట్ల విలువైన నెయ్యి కాంట్రాక్టులు అప్పగించారు. 2019లో టీడీపీ అధికారం కోల్పోగానే హెరిటేజ్ ఫుడ్స్‌కు చెందిన ఇందాపూర్ డెయిరీ టీటీడీ టెండర్ల ప్రక్రియ నుంచి తప్పుకుంది. అయిదేళ్ల పాటు కనీసం బిడ్లు కూడా దాఖలు చేయలేదు. 2024లో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడగానే మళ్లీ తెరపైకి వచ్చింది.

# నివసిస్తున్న చోటే ఇళ్లు

నిర్మించింది. ఇందులో కొన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం అవుతుండగా, కొన్ని దూరంగా ఉన్నాయన్న ఉద్దేశంతో బస్తీ వాసులు వెళ్లేందుకు ఆసక్తి చూపక నిరుపయోగంగా ఉన్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని..లబ్ధిదారులు జీవనోపాధి పొందుతూ ఉంటున్న ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద భారీ భవన సముదాయాలు నిర్మించి కేటాయించాలని సర్కారు నిర్ణయించింది. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీక్యూర్)పరిధిలోని మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను పూర్తి చేయటం, పూర్తయిన రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం రాత్రి సచివాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్‌లతో కలిసి గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్‌లోని బస్తీల్లో జీవనం కొనసాగిస్తున్న పేదల కోసం గతంలో దూరంగా 42 వేల ఇళ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని అధికారులు మంత్రుల దృష్టికి తెచ్చారు. చాలాచోట్ల లబ్ధిదారుల ముసుగులో ఇతరులు చేరుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే పేదలు జీవనోపాధి పొందుతున్న చోటనే వారికి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని మంత్రులు నిర్ణయించారు. ఐదు అంతస్తుల నుంచి పది అంతస్తుల మేర భారీ భవన సముదాయాలు నిర్మించి వారికి కేటాయించాలని నిర్ణయించారు. త్వరలో జరిగే కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. క్యూర్ పరిధిలో ఇలాంటి లబ్ధిదారుల సంఖ్య, వారి ఆవాసానికి ఎన్ని భవనాలు నిర్మించాలి, అందుకు అవసరమయ్యే స్థలం తదితర వివరాలతో పదిరోజుల్లో నివేదిక అందజేయాలని మంత్రులు ఆదేశించారు. మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఆ ప్రాంతంలో జీప్లస్ 5 అంతస్తుల్లో ఇళ్లను నిర్మించాలని నిర్ణయించారు. జేఎన్ఎన్‌యూఆర్ఎం పథకంలో నిర్మించిన ఇళ్లు కూలే స్థితికి చేరినందున, వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే అంశాన్ని పరిశీలించారు. 3 కార్పొరేషన్ల పరిధిలో ఇళ్ల స్థలాలు ఉన్న 28 వేల మంది లబ్ధిదారులకు ఈ నెల చివరిలోగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు.




# ద్వైపాక్షిక బంధం... గ్లోబల్ స్థాయికి!

(మొదటి పేజీ తరువాయి)

లిమిటెడ్, ఫ్రెంచి రక్షణరంగ దిగ్గజం సఫ్రాన్ సంయుక్తంగా భారత్‌లో హమ్మందక్షిపణుల తయారీ, భారత, ఇరుదేశాల సైన్యంలో పరస్పరం అధికారుల నియామకం తదితరాలు వీటిలో ఉన్నాయి. మూడు రోజుల పర్యటన నిమిత్తం భారత్ వచ్చిన మాక్రాన్‌తో మంగళవారం సాయంత్రం మోదీ ముంబైలో సమావేశమయ్యారు. పలు అంశాలపై ఇరువురూ లోతుగా చర్చించారు. భారత్‌ఫ్రాన్స్ ద్వైపాక్షిక బంధాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలని తీర్మానించారు. అనంతరం మోదీ, మాక్రాన్ సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు.

ప్రపంచం ప్రస్తుతం అత్యంత అస్థిర దశ గుండా సాగుతోందని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితుల్లో స్థిరత్వ స్థాపనలో భారత్, ఫ్రాన్స్ భాగస్వామ్యం కీలకపాత్ర పోషించగలదని విశ్వాసం వెలిబుచ్చారు. ఫ్రాన్స్ నైపుణ్యం, భారత వనరులు ఒక్కతాటిపైకి వస్తే అద్భుతాలు జరుగుతాయన్నారు. ఇరుదేశాలదీ ఎలాంటి హద్దులూ లేని ఆదర్శ భాగస్వామ్యం. ఇరు దేశాల మధ్య మొదటినుంచీ ప్రత్యేక సంబంధాలు కొనసాగుతూ వస్తున్నాయి"అని చెప్పారు. భారత్‌కు అత్యంత పురాతన వ్యూహాత్మక భాగస్వాముల్లో ఫ్రాన్స్ ఒకటని ఆయన గుర్తు చేశారు. "మాక్రాన్‌తో తాజా భేటీ ద్వారా ఈ బంధాన్ని ఎన్నడూ లేనంతగా ముందుకు తీసుకెళ్లాం. ఇరు దేశాలు పరస్పర విశ్వాసం, ఉమ్మడి విజన్‌తో కలసి సాగనున్నాయి. ఇది కేవలం వ్యూహాత్మక బంధం మాత్రమే కాదు. ప్రపంచ ప్రగతికి బాటలు పరిచే కీలక బంధం"అని ప్రకటించారు. ఉగ్రవాదం కూడా మాక్రాన్‌తో చర్చల్లో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చినట్టు ప్రధాని తెలిపారు. దాన్ని అన్ని రూపాల్లోనూ తుదముట్టించేందుకు ఇరు దేశాలూ కృతనిశ్చయంతో ఉన్నట్టు చెప్పారు. ఉక్రెయిన్, పశ్చిమాసియాతో పాటు ప్రపంచవ్యాప్తంగా పలు ఇతర చోట్ల యుద్ధ మేఘాలు ఇంకా తొలగలేదని మోదీ గుర్తు చేశారు. "ఈ కల్లోల పరిస్థితుల నుంచి గట్టెక్కించగలిగేది ప్రజాస్వామిక విలువలే అన్నదే భారత్, ఫ్రాన్స్ వైఖరి. ఐరాస వంటి అంతర్జాతీయ సంస్థలను సమూలంగా సంస్కరించినప్పుడే ఈ అంతర్జాతీయ సవాళ్లకు సజావైన పరిష్కారాలు లభిస్తాయి ఆ ప్రయత్నాలకు భారత్, ఫ్రాన్స్ పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తాయి. ఎందుకంటే రెండు దేశాలూ బహుళ ధ్రువ ప్రపంచాన్నే కోరుతున్నాయి"అని వివరించారు. యూరోపియన్ యూనియన్‌తో భారత్ ఇటీవలే తన చరిత్రలోనే అతి పెద్ద స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకుందని మోదీ గుర్తు చేశారు. అది భారత్, ఫ్రాన్స్ సంబంధాలకు కూడా ఎంతగానో ఊపునిచ్చే పరిణామమేనని ఆయన చెప్పారు. "ఇరు దేశాల ప్రజలు, కంపెనీలు ఇకపై రెండు పన్నులు కట్టాల్సిన దురవస్థ తప్పింది. పరస్పర వర్తకం, పెట్టుబడులు తదితరాలను నూతన శిఖరాలకు తీసుకెళ్లేందుకు ఇరు దేశాలకు ఈ ఒప్పందాలు సరికొత్త రోడ్‌మ్యాప్‌గా నిలిచాయి"అన్నారు.



## సారే రావాలి.. మళ్లీ కేసీఆరే కావాలి

- ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**వలిగొండ, ఫిబ్రవరి 17 (తొలివెలుగు):** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను వలిగొండ మండలం పులిగిల్ల గ్రామ యువత ఘనంగా నిర్వహించింది. గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువత కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రజలు సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో గులాబీ జెండా ఎగురవేసి మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూత్ నాయకులు నక్కల నరేందర్ రెడ్డి, నక్కల సందీప్ రెడ్డి, కటిక శ్రీనివాస్, బుగ్గ విజయ్, పల్లెర్ల వెంకటేష్, బుగ్గ ప్రవీణ్, రాచమల్ల నరేష్, వడ్లకొండ పాండు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణకు పక్కా ప్రణాళిక సిద్ధం చేయండి

- ముందస్తుగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు
- కేంద్రాల వద్ద మౌలిక వసతులు తప్పనిసరి
- అధికారులతో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సమీక్ష



**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 17 (తొలివెలుగు):** రబీ 2026-27 వరిధాన్యం కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. మంగళవారం తన కార్యాలయ గదిలో ధాన్యం సేకరణలో భాగస్వామ్యమవుతున్న వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల వద్ద గుర్తింపు చీటి విధానం అమలు చేసి రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా చూడాలని ఆదేశించారు. కేంద్రాల ఏర్పాటులో ఎత్తు, పల్లాలను పరిశీలించి అనుకూలమైన ప్రదేశాలను ఎంపిక చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని స్పష్టం చేశారు. తూకం యంత్రాలు, స్వయంచాలక వరి శు భ్రపరిచే యంత్రాలు, వర్షరక్షణ కవర్లు, గోనె సంచులు సరిపడా సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. ప్రతి కేంద్రానికి కనీసం 50 వర్షరక్షణ కవర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు, నిర్వాహకులు, సిబ్బందికి తాగునీరు, నీడ, పందిళ్లు, గుడారాలు, కుర్చీలు తదితర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అన్ని వరి కొనుగోలు కేంద్రాల వారు ప్రజా పంపిణీ, కొనుగోలు నిర్వహణ ఆన్‌లైన్ దస్త్ర వ్యవస్థలో సంబంధిత నమోదు ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు హరికృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అగ్నిగుండం దాటి... శివ భక్తిని చాటి..





- భక్తి శ్రద్ధలతో అగ్నిగుండాలు
- హర హర శంభో నినాదాలతో పోటెత్తిన జనం

**వలిగొండ, ఫిబ్రవరి 17 (తొలివెలుగు):** మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శ్రీ భవానీ శంకర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో చివరి రోజైన మంగళవారం తెల్లవారుజామున అగ్నిగుండాల మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కణకణ మండే నిప్పుల గుండంలో "ఓం నమఃశివాయ", "హర హర శంభో", "శంకర" నినాదాల మధ్య భక్తులు అగ్నిగుండం దాటి తమ భక్తిని చాటుకున్నారు. అగ్నిగుండం నుంచి నడుచుకుంటూ వెళ్తే శివయ్య అనుగ్రహం లభిస్తుందని, సమస్త రోగాలు నివారించబడతాయని, సిరిసంపదలు కలుగుతాయని, పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం వ్యక్తమైంది. అనంతరం స్వామి, అమ్మవార్లను గ్రామంలోని ప్రధాన కూడలిలో డప్పు చప్పుళ్లతో, కోలాట బృందాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామస్థులు, శివసత్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏడాది జరిగే శివరాత్రి ఉత్సవాల్లో వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరవడం విశేషం. కార్యక్రమంలో ఇందూర్ విద్యాసంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి, స్థానిక సర్పంచ్ దేశబోయిన బాలస్వామి, ఉప సర్పంచ్ కోమల కుమార్, మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్, ఆలయ కమిటీ చైర్మన్ చెవ్వ బిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ కందుల నరేష్, రేపాక సందీప్ రెడ్డి, దేశబోయిన సూర్యనారాయణ, పాశం సత్తిరెడ్డి, జంగం శంకరయ్య, మాధ శంకర్ గౌడ్, బందారపు ఆంజనేయులు, పంతంగి కిష్టయ్య, పంతంగి రాజు, చెవ్వ అశోక్, రేపాక శ్రీనివాస్ రెడ్డి, రావి శ్రీనివాస్ రెడ్డి, నల్లమాస ధనుంజయ్, సిరికొండ జహంగీర్, సిరికొండ బిక్షపతి, కందుల శ్రీను, కందుల మహేష్, బద్దం నర్సింహ, దంతురి శంకర్, వనగంటి సత్యనారాయణ, కందుల ప్రవీణ్, భాస్కర్, మల్లేష్, మార్క వెంకటేష్, యాదయ్య, రామకృష్ణ, ఉపేందర్, బద్దం రవిశంకర్, నాగేందర్, బాలకృష్ణ, పోషయ్య, వెంకటేష్, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉద్యమ నేత కేసీఆర్ జన్మదిన వేడుకలు



- కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న గ్రామస్తులు

**వలిగొండ, ఫిబ్రవరి 17 (తొలివెలుగు):** తెలంగాణ ఉద్యమ నేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్తులు, పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టి 14 ఏళ్లపాటు ఉద్యమం నడిపిన నేత కేసీఆర్ అని కొనియాడారు. అనంతరం పదేళ్లపాటు రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. అలాంటి నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులపై ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ అభివృద్ధి వెనకబడిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో రైతుబంధు వంటి పథకాల ద్వారా రైతులను ఆదుకున్నారని, సకాలంలో ఎరువులు అందించారని గుర్తు చేశారు. ప్రస్తుతం యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని, కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. రైతులు, ప్రజల సంక్షేమం కోసం మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ జాతిపితగా కేసీఆర్‌ను అభివర్ణిస్తూ, ఆయన లేని లోటు రాష్ట్ర ప్రజలకు తెలుస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పులిగిల్ల గ్రామ మాజీ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బుగ్గ మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ పైళ్ల రవీందర్ రెడ్డి, పైళ్ల మల్లారెడ్డి, కొలను రాంరెడ్డి, నక్కల నరేందర్ రెడ్డి, బుగ్గ సత్యనారాయణ, మామిడి మోహన్, బుగ్గ శ్రీశైలం, బుగ్గ ప్రవీణ్, పైళ్ల అంజిరెడ్డి, నక్కల సందీప్ రెడ్డి, బుగ్గ విజయ్, కటిక శ్రీనివాస్, జక్కా నరసింహారెడ్డి, బుగ్గ మహేందర్, కటిక సత్యనారాయణ, దొడ్డి మురళి, కొప్పుల నర్సిరెడ్డి, బుగ్గ నరసయ్య, కాసాని గణేష్, కూరపాటి భాస్కర్, బొబ్బల నర్సిరెడ్డి, దయ్యాల శ్రీశైలం, సామ మహేందర్ రెడ్డి, వేముల దయాకర్, వేముల నరేష్, దయ్యాల సత్యనారాయణ, బుగ్గ దేవయ్య, నరేష్, బీఆర్ఎస్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి
- శ్రీశక్తి భవనాన్ని మహిళా దినోత్సవానికి సిద్ధం చేయండి
- జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదేశం

**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 17 (తొలివెలుగు):** జిల్లాలో పలు సదుపాయాల మెరుగుదల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ విభాగాల ఎస్ఈ, ఈఈ, డీఈ, ఏఈలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అభివృద్ధి పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మంజూరైన పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో, ఎంత మేర నిధులు ఖర్చయ్యాయో, ఎక్కడెక్కడ సదుపాయాల పునరుద్ధరణ జరిగిందో వివరాలు సమీక్షించారు. కలెక్టరేట్‌లో నిర్మాణంలో ఉన్న శ్రీ శక్తి భవనం పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళా దినోత్సవం నాటికి భవనాన్ని ప్రారంభించనున్నందున, అందుకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని సూచించారు. వివిధ అభివృద్ధి పనులు చేపట్టిన నేపథ్యంలో కాంట్రాక్టర్లతో ఒప్పందాలు ఉన్నప్పటికీ పనుల్లో జాప్యం ఎందుకు జరుగుతోందని నిలదీశారు. నిర్ణీత గడువులో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల సౌకర్యాల కల్పన విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. జాప్యానికి తావులేకుండా విభాగాల వారీగా పనులను విభజించి, ఏకకాలంలో నిర్వహించేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ఏ చిన్న పని కూడా పెండింగ్‌లో ఉండకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని, నాణ్యతతో పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. తదుపరి సమీక్ష సమయానికి అన్ని పనులు ప్రారంభమై స్పష్టమైన పురోగతి కనిపించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జడ్పీ ప్రధాన కార్యనిర్వాహక అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సంబంధిత ఇంజినీరింగ్ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధ ప్రచారంతోనే విజయం


- కాంగ్రెస్ అభ్యర్థి గెలుపులో మాజీ కౌన్సిలర్ అరుణ బాలకృష్ణ కీలక పాత్ర
- 10వ వార్డుపై పట్టుతో దేప రమ్య రాజుకు భారీ మెజారిటీ
- ఐదేళ్ల కౌన్సిలర్ అనుభవంతో గడపగడపకూ చేరిన పథకాలు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 17 (తొలివెలుగు):** ప్రజాక్షేత్రంలో అభ్యర్థి విజయం కోసం సమగ్ర ప్రణాళికతో ప్రచారం నిర్వహించడం కీలకమని మరోసారి రుజువైంది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని పదో వార్డు మాజీ కౌన్సిలర్ బొడిగె అరుణ బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయంలో కీలక పాత్ర పోషించారు. ఐదేళ్ల పాటు కౌన్సిలర్‌గా పనిచేసిన అనుభవంతో వార్డులోని స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన అరుణ బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దేప రమ్య రాజు గెలుపు కోసం అహర్నిశలు శ్రమించారు. పార్టీ విధానాలు, సంక్షేమ పథకాలు, భవిష్యత్ ప్రణాళికలను ప్రజలకు వివరించి ప్రత్యక్షంగా ఓటర్లను సంప్రదించారు. ప్రజలతో నేరుగా మమేకమై ప్రచారం నిర్వహించడం ద్వారా అభ్యర్థి విజయాన్ని సులభతరం చేయడంతో పాటు అత్యధిక మెజారిటీ సాధించడంలో సహకరించారు. అదే వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు పోలోజు శ్రీనివాస చారి కూడా ప్రజా ప్రయోజనాలను ప్రాధాన్యంగా తీసుకుని విస్తృతంగా ప్రచారం నిర్వహించి విజయానికి తోడ్పడ్డారు. వీరితో పాటు ఇంచార్జ్ ఉప్పల లింగస్వామి, పలువురు నాయకులు, కార్యకర్తలు పదో వార్డు విజయంలో భాగస్వాములయ్యారు.



## యథావిధిగా 'ప్రత్యేక గ్రీవెన్స్'

- 19న ఉద్యోగవాణి, ప్రజా ఫిర్యాదుల స్వీకరణ
- జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి భువనగిరి, ఫిబ్రవరి 17 (తొలివెలుగు)** జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్, ఉద్యోగవాణి కార్యక్రమాలు ఈ నెల 19న యథావిధిగా కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలపై వినతులు అందజేయవచ్చని పేర్కొన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌కు వచ్చి ఫిర్యాదులు ఇవ్వాలని, వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తామని ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జాతీయ దిన పత్రిక
తొలివెలుగు
మన భాష.. మన పత్రిక..





# పేదల ఆకలి తీర్చడం సంతోషకరం

- ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ
- బస్టాండ్ వద్ద పేదలకు భోజన సౌకర్యం
- ప్రతి అమావాస్యకూ కార్యక్రమం నిర్వహణ
- సేవా కార్యక్రమాలు అభినందనీయం: మంచికంటి భాస్కర్ గుప్తా

**చౌటుప్పల్, ఫిబ్రవరి 17 (తొలివెలుగు):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ వద్ద చౌటుప్పల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పేదలకు ఉచితంగా భోజనం అందజేస్తూ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచికంటి భాస్కర్ గుప్తా హాజరై అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. చౌటుప్పల్ ఆర్యవైశ్యులు ఐక్యంగా ప్రతి అమావాస్య రోజున పేదలకు అన్నప్రసాదం పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. పేదల ఆకలి తీర్చడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని, ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి అమావాస్య రోజున ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సోమవారం సత్తయ్య, కామిశెట్టి చంద్రశేఖర్, తడకమళ్ళ శ్రీనివాస్, కాంసెట్టి భాస్కర్, దాచేపల్లి శ్రీనివాస్, మంచికంటి రమేష్, నీలా రమేష్, నీల సత్యనారాయణ, ఊర కృష్ణమూర్తి, సింగిడికొండ శీను, సాయి గట్టు వినోద్, మరియాల కనకయ్య, తాటిచెట్టు వెంకటేశ్వర్లు, వి. శోభన్ బాబు, సతీష్ కుమార్, గుండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె కిషోర్‌కు 'నేషనల్ ఐకాన్' పురస్కారం

- కళ, సామాజిక రంగాల్లో విశేష కృషికి గుర్తింపు
- చెన్నైలో ఘనంగా అవార్డు ప్రదానం
- మరో అరుదైన మైలురాయిని చేరిన కళాకారుడు




**సూర్యాపేట, ఫిబ్రవరి 17 (తొలివెలుగు):** తెలుగు నాటక రంగంలో పద్యాల కళాకారుడిగా, తబలిస్ట్‌గా, స్టేషన్ సింగర్‌గా విశిష్ట గుర్తింపు పొందిన డా. పల్లె కిషోర్ కుమార్ 'నేషనల్ ఐకాన్' పురస్కారం అందుకున్నారు. సంగీతం, సామాజిక సేవల రంగాల్లో ఆయన అందిస్తున్న విశేష సేవలను గుర్తిస్తూ ఈ ప్రతిష్టాత్మక అవార్డును ప్రదానం చేశారు. ప్రస్తుతం జనఎత్రి ఫౌండేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న డా. కిషోర్ కుమార్ సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 175కు పైగా జాతీయ స్థాయి అవార్డులు అందుకోవడం ఆయన ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తోంది. చెన్నై, బెంగళూరు, మైసూరు తదితర ప్రాంతాల్లో జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆయన ప్రతిభకు ప్రశంసలు లభించాయి. ఈ విజయాలకు ప్రోత్సాహం అందించిన వారిలో ఐఏఎస్ అధికారి రెహ్మాన్, ఎన్‌కౌంటర్ ఆఫీసర్ నాగేశ్వరరావు, హైదరాబాద్‌కు చెందిన సినీ దర్శకుడు డా. మాగంటి ప్రసాద్ బాబు, జనఎత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. మునీర్ తదితరులు ఉన్నారు. వారి సహకారంతో డా. కిషోర్ కుమార్ తెలుగు నాటక రంగంలో మరింత గుర్తింపు పొందుతున్నారు. ఫిబ్రవరి 17, 2026న చెన్నైలో అమెరికా యూనివర్సిటీ ప్రెస్, ప్రపంచ శాంతి కోత సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలో ఈ పురస్కారం అందజేశారు. కళా, సామాజిక సేవలకు అంకితమైన వ్యక్తులను సత్కరించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకుంటూ సంగీతం, సామాజిక సేవల ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# నేడు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

- లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలి: తహసీల్దార్
- ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ
- మధ్యాహ్నం 3 గంటలకు రైతు వేదికలో కార్యక్రమం

**వలిగొండ, ఫిబ్రవరి 17 (తొలివెలుగు):** వలిగొండ మండల పరిధిలోని లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను బుధవారం పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ జి. దశరథ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక రైతు వేదికలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని చెక్కులను అందజేస్తారని పేర్కొన్నారు. లబ్ధిదారులు సకాలంలో హాజరై చెక్కులను తీసుకోవాలని ఆయన కోరారు.



# జననేతకు జన్మదిన నీరాజనం

- చౌటుప్పల్‌లో హోరెత్తిన గులాబీ శ్రేణుల సంబరాలు
- 'పేదవాడి పెద్దకొడుకు కేసీఆర్'.. కొనియాడిన మాజీ ఎమ్మెల్యే
- ఆసరా, కళ్యాణలక్ష్మి పథకాలతో ఇంటింటికీ వెలుగులు
- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ
- సంక్షేమ పథకాలే కేసీఆర్ కు శ్రీరామరక్ష: కూసుకుంట్ల
- పార్టీ కార్యాలయంలో పండుగలా కేక్ కటింగ్ కార్యక్రమం






**చౌటుప్పల్, ఫిబ్రవరి 17 (తొలివెలుగు):** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన వేడుకలు చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సమీపంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమ నాయకుడిగా ప్రారంభమైన కేసీఆర్ ప్రస్థానం ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో ముందుకు నడిపించిందన్నారు. మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టుల ద్వారా సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపారని పేర్కొన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించి రైతు బాంధవుడిగా నిలిచారని కొనియాడారు. కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పింఛన్లు వంటి పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని, ప్రతి ఇంటికి పెద్దకొడుకులా అండగా నిలిచారని నాయకులు పేర్కొన్నారు. తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన దూరదృష్టి నాయకుడిగా కేసీఆర్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, పిఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ బొడ్డు శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు ఊదరి యాదయ్య, కొయ్యడ శేఖర్ గౌడ్, గడ్డం ఇందిరా రాజారత్నం, సర్పంచులు కాకి శ్రీలత సుందర్, సమ్మిరెడ్డి భారతమ్మ జనార్ధన్ రెడ్డి, తొర్పునూరి మల్లేశం గౌడ్, దయాకర్ చారి, కానుగు బాలరాజు, చుక్క యాదయ్య, తాడూరి పరమేష్, అత్తర్ భాష, గుండెబోయిన వెంకటేశం, అంజయ్య యాదవ్, సుర్వి మల్లేశం గౌడ్, జక్కిడి మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








# నిర్మల్ బల్దియాలో అక్రమాల కు ఇక చెక్ జరిగేనా....

**ఆదిలాబాద్ (తొలివెలుగు:** నిర్మల్ బల్దియాలో ఇటీవల కా లంలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నా యి. భూ కబ్జాలు రోడ్ల అక్రమా లు తదితర అక్రమాలు ఎన్నో జరిగాయి. వాటిని పట్టించు కునే నాథుడే కరువయ్యాడు. కొత్త పాలకవర్గం పై స్థానిక ప్ర జలు ఎన్నో ఆశలు పెట్టుకు న్నారు. నిర్మల్ మున్సిపాలిటీ లో జరుగుతున్న అక్రమాలకు చెక్ పెడుతారన్న ఆశాభావా న్ని వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘ కా లంగా బల్దియాలకు పాలక వ ర్గాలు లేకపోవడం వల్ల సిబ్బం ది ఆడిందే ఆట పాడిందే పా టగా మారింది. పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్ప డుతూ ఇష్టారాజ్యంగా వ్యవ హరించారు. అధికారుల అం డ తోనే పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు మునిసిపాలిటీకి చెందిన భూములు ఆక్రమన కు గురయ్యాయని ఆరోపణ లు పెద్ద ఎత్తున వినిపిస్తున్నా యి. అంతేకాకుండా మునిసి పాలిటీకి చెల్లించాల్సిన రా యల్టీలను అనేకమంది అక్ర మార్కులు ఎగ్గొడుతున్నట్లు తె లుస్తోంది. అధికారుల అండ దండలతో అనేకమంది బడ వ్యాపారులు గృహ నిర్మాణాల పేరిట అనుమతులు తీసుకొ ని పెద్ద ఎత్తున వ్యాపార స ముదాయాలు నిర్మిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటిపై స్వయానా ఫిర్యాదులు అంది నా కూడా ఏ మాత్రం పట్టించు కోవడం లే దనే ఆరోపణలు గీ ప్పుమం టున్నాయి. ఇటీ వల నిర్మల్ పట్టణంలోని ద్యా గవాడ కాలనీలో ఓ వ్యాపారి గృహ నిర్మాణం పేరుతో అను మతులు తీసుకొని అతితక్కు వ రుసుము చెల్లించి పెద్ద ఎ త్తున వ్యాపార సముదా యా. న్ని ని ర్మిస్తున్నారని స్వయానా ఆ కా ఏలనీవాసులు ఫిర్యాదు లు చేసినా అధికారులు ఏ మాత్ర స్పందించడం లేదని వారు ఆరోపించారు. నిర్మల్ మున్సిపాలిటీ కార్యా లయం లో ఓ సీనియర్ అధి కారి ఈ అవినీతి అక్రమాలకు చక్ర తిప్పుతున్నాడని ఆరోప ణలు ఉన్నాయి.

# అదిలాబాద్ మున్సిపాలిటీని కైవసం చేసుకున్నాం

**ఆదిలాబాద్ (తొలివెలుగు:** ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కి మద్దతిచ్చిన కౌన్సిల్ సభ్యులకు ఆదిలాబాద్ డీసీసి అధ్యక్షు లు డా నరేష్ జాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. సెక్యు లర్ పార్టీల మద్దతుతో మున్ని పల్ పీఠం గెలుచుకున్నామని, మతోన్మాద పార్టీకి షాక్ ఇచ్చా మని ఆదిలాబాద్ డీసీసీ అ ధ్యక్షుడు నరేష్ జాదవ్ అన్నా రు. మంగళవారం పట్టణంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో డీసీసీ కార్యాలయం నుం డి ప్రారంభమైన ర్యాలీ పట్ట ణంలోని పలు ప్రధాన కూడళ్ల గుండా కొనసాగింది. పెద్ద ఎ త్తున హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అ భిమానుల జై కాంగ్రెస్ నినాదా లతో ర్యాలీ ఆసాంతం దద్దరి ల్లింది. ఈ ర్యాలీలో ప్ర ధాన కూడళ్ళ గుండా కొనసాగుతూ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ జెండా లు ఊపుతూ ఉత్సాహంగా ముందుకు సాగారు. ఈ సంద ర్భంగా డా నరేష్ జాదవ్ మా ట్లాడుతూ బండారి అనూష – సతీష్ ని చైర్ పర్సన్ గా గెలవ డానికి సహకరించిన సెక్యూల ర్ పార్టీలకు స్వతంత్ర అభ్యర్థు లకు కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి రాముని పేరు చెప్పి,మ తం పేరు చెప్పి ఓట్ల అడగడం తప్పితే అభివృద్ధి పేరు చెప్పి అడగలేదని,కాని కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చూపి ఓట్లు అ డిగిందని తెలిపారు. సామాజి క న్యాయం గురించి బిజెపికి మాట్లాడే హక్కు లేదని, తెలం గాణలో గెలిచిన మున్సిపల్ చైర్మన్ పీఠాలలో 56% బీసీల కు, మహిళలకు 80% మంది ని చైర్మన్ లు గా చేసింది అని తెలిపారు. ఆదిలాబాద్ అభి వృద్ధి కి డీసీసీ అధ్యక్షుడిగా మున్సిపల్ చైర్ పర్సన్ అనూ ష – సతీష్ కి తన సహకారం ఎప్పుడు ఉంటుందని తెలి పారు. ఈ కార్యక్రమం లో అయన తో పాటు ఆదిలాబా ద్ నియోజకవర్గం ఇంచార్జీ కంది శ్రీనివాస రెడ్డి, టీపీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత, మాజీ డిసిసి సాజిత్ ఖాన్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర జ నరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మ న్ గిమ్మ సంతోష్, ఏలేటి అ శ్విన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నూ తన కౌన్సిలర్ లు కాంగ్రెస్ నా యకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.

